# శ్రీమతి - శ్రీవారు -

"నాన్నోయ్!... నాన్నోయ్!...."

అంటూ జారిపోతూన్న చింకిలాగును ఒక చిన్నారిచేత్తో పైకి లాక్కుంటూ, ముక్కుంట సంతతధారగా కారే లావాని ముండతో మీదికి ఎగబోస్తూ కేకలు పెడుతున్నాడు మా రెండో ప్రబుద్ధుడు పరుగెత్తుతూ—

ప్లాటుఫారం దాటి స్పీడు పుంజుకునే సమయంలో గొలుసులాగుడికి ట్రెయిను ఠక్కున ఆగినట్లుగా, ఆ గావుకేకలు విన్న నేను, ఏం ప్రమాదం సంభవించిందో అని వెంటనే ఆగిపోయాను.

"అమ్మ రమ్మంటూంది....రా...."

అంటూ పంచె గోచీని మర్కటంలా పట్టేసి, జలగలా సాగటం ప్రారంభించాడు. గొల్లభామ డబ్బాపాలు త్రాగి పెరిగితేనే ఇలా ఉన్నాడు, అసలు తల్లి పాలమీదయితే వీణ్ణి పట్టశక్యం కాకపోయేదేమో అనిపించింది నా పాపిష్టి హృదయానికి-తల్లి ఆజ్ఞ శిరసావహించటంలో వాడు చూపుతూన్న పట్టుదల నన్ను ముగ్ధుణ్ణికూడా చేసింది—

"ఏరా...ఏం వచ్చిందని మళ్ళీ రమ్మంటూంది...పద వస్తున్నా." అంటూ గృహోన్ముఖుడ నయ్యాను.

గుమ్మంలో దర్జాగా నుంచొని చంకలోనున్న చంటాడికి గోరుముద్దలు మురిపెంగా పెడుతూన్న మా శ్రీమతిని చూడగానే ఒళ్ళుమండింది.

"వెడుతూన్న వాణ్ణి వెనక్కి పిలవవద్దని ఎన్నిసార్లు చెప్పేను?...ఇహ నీకు బుద్ధి రాదా?..." అని గ్రుడ్లెర్రచేశా.

నా కోపం సత్తురూపాయి లాంటిదని, చెలామణి అయ్యేది కాదని సెంట్ పర్ సెంటు తెలిసినప్పటికి అలవాటు ప్రకారం మరచిపోయి ఒక ధణుతు ఎగిరించే—

"ఓ....మహా చెప్పొచ్చారులెండి.... ఇలా శకునాలు చూసుకుంటూ, ఆఫీసుకు వెళుతూండబట్టే మనపని ఇంత ఇదిగా వెలుగుతూంది...." అని మూతి ఆ చివరనుండి ఈ చివరకు రయ్యిమని త్రిప్పింది...

"మనపని వెలగక ఆరిపోయిం దంటావా? ......నిక్షేపంగా ఉంది...మన కేం......



# ఖండవిల్లి సాంబశివరావు—

అసలునీకు సంతృప్తి అనేది ఏకోశానా లేదు" అని నేనూ విసుక్కున్నా..

"ఇవా వేదాంతాలుచాలిద్దురూ.. చూడండి. ఇవాళ ఏమయినాసరే సినీమాకు వెళ్ళితీరాలి...ఆఫీసుఫైళ్ళలో తలదూర్చేసి ప్రపంచాన్ని మరచిపోతే మళ్ళీ వారంవరకు వెళ్ళేసం పడదు...అయిదూ అం...గని కొట్టేసరికి ఇంటికి వచ్చేయాలి...ఆలస్యంచేశారా టిక్కట్లుదొరకవు ... దొరికినా నిలబడే చూడాలి మొన్నట్లా...మరచిపోకండి! మీ పుణ్యంఉంటుంది!"అంటూ ఒకటికి పదిసార్లు చెవిటివాడికి మతిలేనివాడికి చెప్పినట్లుగా చెప్పింది మాకంబుకంఠి!!!

"వెళ్ళొస్తా!..." అడిగేను ధుమధుమలాడుతూ.

"వచ్చేటప్పుడు పావు శేరు మల్లెపువ్వులూ, ఓమూర జాజిదండా పట్టుకురండి...మరచిపోకండి."

నేనువెంటనే సైకిలుఎక్కాను...ఎదురుగా ఉంటే ఏదోఒకటి చెప్పబుద్ధి మా ఆవిడకు వాళ్ళనాన్న (తహశీలుదారు)లా...

* * *

పగిలిపోయిన బిసీనాటి గోడగడియారం "సినీమాగోయ్...సినిమాగోయ్..."అంటూ అయిదుసార్లు మూలిగేసరికి డ్రాయరు తాళాలు వేసి, కుర్చీకితగిలించిన కోటు ఒంటికి తగిలించి, బీడీముట్టించి బయలుదేర సిద్ధమయ్యేను.

ఇంతకూ ఇవ్వాళ ఆదివారం—

హాలీడేలోకి పబ్లిక్ హాలీడే—

అంచేత అయిదింటికే బయలుదేరడంలో ఆశ్చర్యపడనక్కర్లేదు... ఆశ్చర్యపడనక్కర్లేదు.

సరిగ్గా అదేసమయానికి మా దొరగారు చక్కగా తలంటుకొని ఆఫీసుకువచ్చేరు... దొరగారికి ప్రతీ ఆదివారం తలంటుకోటం అలవాటు—

శ్రీవారికి పాపం ఆదివారమని గాని, ఆదివారం అనిగాని, పండగపబ్బం అనిగాని— రాత్రిఅనిగాని, పగలుఅనిగాని ఎరుగరు... అసలు వారు ఆశించరుకూడా–ఒక్కతడవ అజీవికి రెస్టుంటే మీాకేసినట్టు—

ఇరవైనాలుగు, మూడువంతుల అరవై అయిదుగంటలూ కానుగద్దులాగ, పని భారంతో క్రుంగిపోతుంటారు. గీతాకారుడు సెలవిచ్చినట్లు శ్రీవారు కేవల'కర్మయోగి'... ఎంతసేపూ,కర్మ...కర్మ...కర్మ...(అంటే పని) అంటూంటారు...ఎవడికో ఒకడికి కర్మ చేయడమో లేదా ఎవడిచేతనైనా కర్మ చేయించటమోతప్ప రెండోదితెలీదు వారికి...

శ్రీవారు ఆఫీసుకి ఇలా ఆయిదుగంటలకు రావటం ఇదే మొదటిసారికాదు. ప్రతిరోజూ అందరూ ఇళ్ళకు వెళ్ళేవేళ, శ్రీవారు ఆఫీసుకు వచ్చే వేళ.

పైశాచిక ప్రవృత్తిగలవారికి సంధ్యాసమయం సమీపిస్తున్నకొద్దీ బలం విజృంభిస్తుంది పగలుకన్నా రాత్రే దిట్టంగా పని చేయగల శక్తిని ప్రసాదించిన ఆ పరమాత్ముని వెనోళ్ళ అనాలిగాని శ్రీవారిని అనవీలా? ఒక వేళ నోరుజారి అన్నామా నాలిక తెగిపోదూ!... శంకరగిరి మన్యాలు, దండకారణ్యం ప్రాంతాలు సందర్శించమూ!! కుమ్యులేటివ్ ఎఫెక్టుతో ఇంక్రిమెంటులు ఎగిరిపోవూ!... పాపంశమించుగాక... ఇవన్నీ నేనే అంటున్నానా!! కలగాదు కదా!...

గాపురిస్తుంది...చెవులు వినవొల్లవు...... నేత్రాలు చూడనిచ్చగించవు......మనస్సు దానాలేనిగుజ్జులా ఈదురోమంటూంటుంది. ...కర్మేంద్రియాలు, జ్ఞానేంద్రియాలుఎగురు తిరిగిన విపరీత విపత్కర పరిస్థితిలో శ్రీగా సప్లయిచేయబడ్డ వాహనంమీద కర్మ (అంటే పని...!) ప్రారంభించటానికి



ఉదయం తొమ్మిదిన్నరకు ఉడికీ ఉడకని క్రొత్త బియ్యపు అన్నం ప్లస్ కాటోయిన కందిపప్పు మైనస్ నెయ్యితో కలికేసి శరవేగంతో ఆఫీసుకు వచ్చిన ప్రాణికి, సాయంకాలం అయిదు అవుతూందనగానే నరాలు వోడేస్తాం [illegible] ప్రత్తువ నిలువెల్లా

వచ్చిన శ్రీవారిని చూడశక్యంగాకుండా ఉంటుంది.

నాలుగు గంటలకు సుష్టుగా డజనో, జడనున్నరో నేతిగారెలు (అల్లప్పచ్చడితో సహా) ఎడానెడా పావుశేరు పాకం జీడిపప్పు తినేసి అర్ధశేరు చిక్కని బఱ్ఱెపాలు లోతో

# శ్రీమతి - శ్రీవారు

...కారార్థం పుచ్చుకుని వచ్చి, ఆఫీసులో పంకా క్రింద, కుషన్ చైరులో జమాయించి కూచుని, “బేస్.....బేస్......బేస్....” మంటూ పైకప్పు ఎగిరి పొయ్యేటట్లు తేణుస్తూ వినలేక చుట్టుపట్ల జనం భస్తూండగా (పాపం శ్రీవారు ఏం చేయగలరు!...ఆ త్రేణుపుల్ని రమ్మనమని వారు ఆహ్వానించేరా?) తిన్నది అరిగే పర్యంతం అది బాగులేదని, ఇది బాగులేదని, అది చేయలేదేం, ఇది చేయలేదేం అని—బల్ల గుద్దుతూ బెల్లునొక్కుతూ సిగరెట్లు త్రాగుతూ, పక్క పొడినస్యులో చెకుగుడు ఆడేసి—త్రాహి, త్రాహి అని తాబేదార్లు ఆర్తనాదాలు చేసేవరకు, పాహి పాహి అని ప్రార్థించేవరకు (?) భస్తేవదలరు.

ఈ వ్యాయామ క్రీడ రోజూ జరుగవలసిన కార్యక్రమంలో ఒకటి.

శ్రీవారిలో దూర్వాసుడు, పరశురాముడు ప్రత్యక్షమవుతూంటారు...వారి దర్శనం ఒక్క తాబేదార్లకు తప్ప అన్యులకు లభించదు.

శ్రీవారికి కోపం ఒక్కొక్కసారి పట్టరానంత వచ్చేసి, కట్టలు త్రెంచుకొని, హుంకరించుచూ, ఫైళ్ళు మీదకు విసరటం రూపంలో గాని, బూతుల పంచాగ పఠనరూపంలో గాని, చేతికంటే దూరంలో ఉన్నట్టయిన చెంపకాయల రూపంలో గాని ప్రవహించేసి తిరిగి ఎండిపోతుంది...

ఈ మధ్యనే నా జూనియర్ శ్రీవారు కోపోద్రిక్తులయి ఉన్నట్లు గమనించక ఏదో అందామని పెదిమలు సవరించుకో బోతూండగా, శ్రీవారు విశ్వరూపం చూపించి వానికి దవడపుడి చేశారు. అతను కిక్కురుమనకుండా ఏసు ప్రభువును ముమ్మారు తలచుకొని రెండో దవడకూడా అందించేడు చిరునవ్వుతో.

అసలు వాడు దంతసిరితో పుట్టి ఉండాలి. ...లేకపోతే శ్రీవారు ఆ దవడచూసి అమాంతంగా విసయిపోయి “అసలు ట్రూసర్వెంటు అంటే నువ్వేనోయ్ మైడియర్ బోయ్...” అనేసి నన్ను ఓవర్ లుక్ చేసి ఆ శుద్ధి చేయబడ్డ ప్రాణికి ప్రొమోషను ఇప్పించేరు—

నాకూడా దేహశుద్ధి అవుతేనే గాని ప్రొమోషను వచ్చే యోగం లేదని లాబీ వర్గాల్లో గుసగుసలు—దీన్నిబట్టి అయ్యగారు నడ్డమీద (విరిగేవరకు) కొట్టే బాపతేగాని, పొట్టమీద పొడిచే క్రూరాత్ములుగారని రుజువవుతూంది కదూ!

శ్రీవారి దర్పం ఒక్కటే చాలదన్నట్లు ప్రక్కడవాలా బంట్రోతు పిచ్చేశ్వర్రావ్ (అసలు పేరు పిచ్చిగాడు) దావత్తు యమదాపత్తుగా ఉంటుంది. వాడెప్పుడూ మంగుకొట్టేసి ఎవ్వరెడీ బ్యాటరీలా ఉంటాడు—పూర్వజన్మలో వాడు యమదూతగా ఉండి ఉంటాడు—

అయ్యగారు ఆఫీసుకు రావటంతోనే మన సినీప్రోగ్రాం ‘ఆంఫట్’ అయిందనుకున్నా. ఇంట్లో శ్రీమతికిచ్చిన స్వీట్ ప్రామిస్ కాలదోషం పట్టిన ప్రామిసరీనోటు అయింది... సినీమాకు పోదామని ఆమె హడావుడిగా అన్నంమాత్రం వండి మరే అయిటాలు వండక ... వీర రసోత్పత్తికారకం అయిన ఆవకాయమీదనే ఆధారపడి, తొందర తొందరగా పిల్లకాయలకు తలకాయలు దువ్వి, పౌడరు కొట్టేసి బట్టలు తొడిగేసి, తనూ టోయిలెటు అయి, గువ్వపిట్టలా గుమ్మం దగ్గర సైన్యంతో బైఠాయించి చిన్న రాగవకునని చిన్నప్పుడు నేర్చుకొన్న కీర్తన మెల్లగా, చల్లగా పాడుకుంటూ నా రాకకై చంద్రునికోసం చకోరీలా, భాస్కరునికోసం పద్మినిలా కూచుని ఉంటుందనుకున్నా గతానుభవప్రకారం.

“అయిదయిపోయింది ... రారూ?...” అని ఆమె మళ్ళీ మళ్ళీ అడుగుతున్నట్లు ఫీలయ్యేను. హృదయంలో ఆరాటం ఎక్కువ అయింది. ఎలా ఆఫీసునించి ఉడాయించటం? ఉపాయం ఏది? అనుకుంటూ శూన్యంలోకి చూస్తూ కూచున్న నా ఘ్రాణేంద్రియానికి గుప్పుమని బట్టీ సారాయి వాసన తగిలింది. తూలుతూ యోగుదుగా నుంచున్న పిచ్చేశ్వర్రావ్ విగ్రహం కంటబడింది.

“పడతావ్ ... కూర్చో అలా ...” అన్నా...

“మన కలవాలే...ఘరవాలే” అన్నాడు వాడు.

“ఏరా...ఇవాళ ఎంత రాత్రవుతుందిరా ఇంటికెళ్ళేసరికి?” అని అడిగేను.

వాడు ఆఫీసు వాసాలకేసిచూసి ఏదో లెక్కకట్టి కళ్ళుత్రిప్పి “పదవుతుంది...” అన్నాడు.

నా బాడీమండలం ఒక్కక్షణం స్తంభించింది. వాడి లెక్క యమకరకు అని నాకు తెలుసు. శ్రీవారికి వాడు రెండో గుండెకాయ...

“ఒరేయి పిచ్చేశ్వర్రావ్! నీ బుగ్గమీద విచ్చరూపాయంత నేరంగు మచ్చను చూస్తే, నీకేదో పెద్దయోగం పట్టేటట్లు కనబడుతూందిరా...” అని ఒక్క చరుపు చరిచా “అబ్బబ్బ...” అంటూ తణుముకొని ఊరుకున్నాడు-లోపల కోపం మండిపోతూండగా కొట్టినదెబ్బ అని వాడికేం తెలుసు!—

“ఏదీ నీ చెయ్యి ఇలా పారేయి.....” అన్నాను వాడు సంతోషంతో చెయ్యి యిచ్చేడు. నేను హస్తరేఖలు పరిశీలిస్తూండగా “అయ్యా, నాకు పిల్లలు పుడతారండీ? ...”సిగ్గుతో కూడిన ప్రశ్న వేసి గుటకలు మింగుతున్నాడు.

“ఓరి నీ ఇల్లు బంగారంగానూ! ఎలారా పుడతారు?? అని మళ్లీ చరిచా...

ప్రఖ్యాత హాస్యనటుడు గ్రూషో మార్క్స్ మిత్రులతో ఏదో పార్టీలో ఉన్నప్పుడు, వేటలో మహాఆసక్తిఉన్న ఓ రిటైర్డ్ కర్నల్ ఇంకో విషయంగురించి ఎవర్నీ మాట్లాడనీయకుండా ఆఫ్రికాలో తన వేట అనుభవాలు చెప్పకుపోతున్నాడు. అందరికీ విసుగ్గానే ఉంది కాని కర్నల్ గారు మాత్రం మహా హుషారుగా చెప్పకుపోతున్నారు ...తనోసారి సింహంనోట్లో పడకుండా ఎలా తప్పించుకొన్నాడో ఆ సంఘటన “...తీరా చూస్తే తుపాకీలో గుళ్ళన్నీ ఐపోయాయి!...చేతులో ఇంకో ఆయుధం లేదు! తక్కిన వేటగాళ్ళంతా దూరంగా ఉన్నారు... మసక చీకటి, కీకారణ్యం, పది అడుగుల దూరంలోనే ఆ సింహం గర్జిస్తూ నిల్చుంది. ఒక్క నిమిషంలో మీదపడి చంపేయవలసిందే...కాని...ఆ సమయంలో నేను ఏం చేశానను కున్నారు...” సరిగ్గా ఆ సమయంలోనే మార్క్స్ అందుకొన్నాడు...“మీ రేదో వేట అనుభవం చెప్పిఉంటారు సింహానికి... వెంటనే నిద్దరొచ్చి సింహం పడుకొని ఉంటుంది”...అన్నాడు బద్ధకంగా ఆవలిస్తూ...

—యం. వి. యస్. రావు
(భువనేశ్వర్)

చెప్పొద్దూ, నాకు వాడిమీద కోపంకాదీ ఈ సదవకాశం వినియోగించుకొని తృప్తి పడుతున్నా—

వాడు నడ్డి తడుముకుంటూ "అదేంటయ్యగోరూ! అలా అంటున్నారు!..." అన్నాడు సినీమా టిక్కట్టు దొరకని అభాగ్యుడిలా ముఖం పెట్టి—

"ఇరవై నాలుగు గంటలూ ఇక్కడే పడి ఏడుస్తుంటేవి..... ఇల్లూ వాకిలీ గొడవ ఏం పట్టించుకోవయితివి...రోజల్లా ఆఫీసరుగారి సేవకే చాలకున్నది ... గబ్బిలంలా ఆఫీసుని, ఆఫీసరుని పట్టుకొని వేలాడుతూంటే నీకు ఈ జన్మలో పుట్టర్రా మొద్దూ." అని మళ్ళీ దరిచా.

"అబ్బబ్బ... చచ్చి నానండి ఇయ్యేళ నన్ను బతికనిచ్చేటట్టు లేదు..." అంటూండగా వాడి ఎర్రగుడ్లలో నీళ్లు చిమ్మాయి...

పిల్లలు పుట్టరని అన్నాననో, లేక నా దెబ్బమాహాత్మ్యమో చెప్పలేను; వాడికి కన్నీరు జలజలా కారింది. మళ్ళీ ప్రారంభించేడు కళ్లు గుడ్డతో అద్దేసుకుని.

"ఇంతకూ ఏం చేయమని సలహా... చెప్పండయ్యగోరూ ... ఇంట్లో ఆడమ్ముండ ఒకట్టు గోల మీరన్నట్టుగానే!... ఆఫీసగారు ముండేటేవా నాకు గుడ్డేట్టావా అని.... పిల్లలకోసం కులవరిం చేస్తూంది బాబయ్యా... అదేదో ఊళ్లో ఆశ్రమంలో చోములారున్నారట...ఆయన గారి దగ్గర కెడితే పిల్లలుడతాగుట ... పోదామంటే అయ్యగారు చెలవియ్యటంలేదు..." అన్నాడు విచారింగా.

"అన్నారూ!...అలా అంటారని నే చెప్పాడో అనుకున్నారా!...అందుకు నా ప్వం విచారించకు...ఒరేయ్ పిచ్చిగా!... కబంధుడిలా బ్రహ్మాండమయిన శరీరం మాత్రం ఉందిగాని బుద్దేది రా నీకు?...ఎవడో సోములారా నీకు చేసేది? ఎకరం బాతిక చాతీ పెట్టుకొని వాడిదగ్గర కెళ్ళటానికి సిగ్గేయ లేగురా?... పనుచు పెళ్లాంగదా! రాత్రిం బవళ్లు మంగు సేవిస్తూ ఇక్కడే పక్షిలా తిరిగి ఏండవక పోతే, దాన్ని ఓసినీమాకని, ఓనాటకానికని, తీసుకెళ్ళి చిలకా గోరింకల్లా ఉసారుగా ఉత్సాహంగా, ఆనందంగా, హాయిగా సంసారం చేసుకొని, పిల్లా పాపల్ని కని సుఖంగా ఉండకూడదూ..." అని నే చెబుతూండగానే లోపలనుండి కాలింగ్ బెల్ ఖంగుమని మోగింది.

సచ్చేశ్వర్రావ్ హర్షపులకిత శరీరంతో నేనగయిమని లోపలకు వెళ్లి ఇట్టే తిరిగి వచ్చి "సార్ ...మిమ్మల్ని రమ్మంటున్నారు..." అన్నాడు మీసాలు మీద కెగతోసుకుంటూ—

వాడు మీసం ఎగదోసి మాటాడినప్పుడల్లా ఏదో కొంపమునిగే విషయం ఉందనే నాకు భయం......

"ఆంధ్ర సచిత్ర వారపత్రిక

# ఉగాది నవల పోటీ

1961 ఆంధ్ర సచిత్ర వారపత్రిక ఉగాది ప్రత్యేక సంచికలో ఆకర్షణగా నవల పోటీ నిర్వహించడానికి నిశ్చయించాము. రచయితల సహకారం అర్థిస్తున్నాము.

ఈ పోటీని తెలుగు వారికి సంబంధించిన సాంఘిక నవలలకు మాత్రమే పరిమితం చేయడానికి నిశ్చయించాము. ఇతివృత్తం ఫలానా విధమైనదిగా ఉండాలనే నిబంధన మేమీ లేదు.

అయితే పోటీలో పాల్గొనేవారు ఈ దిగువ పేర్కొన్న అంశాలను గమనించవలసి ఉన్నది:

పోటీలో పాల్గొనడానికి ప్రవేశ రుసుము ఏమీ లేదు. ఎవరు అయినా పాల్గొనవచ్చు. నవల వ్రాత ప్రతి ఫుల్‌స్కేప్ సైజు 150–200 కాగితాలకు పరిమితమై ఉండాలి. కాగితానికి ఒక ప్రక్కనే వ్రాయవలసి ఉంటుంది. వాటిని పంపేటప్పుడు 'ఉగాది నవల పోటీకి' అని కవరుమీద స్పష్టంగా వ్రాయవలసి ఉన్నది. బహుమతి పొందని నవలలను త్రిప్పి పంపగోరువారు వాటితో తగు మాత్రం పోస్టేజి పంపవలసి ఉంటుంది. బహుమతి పొందకపోయినా యోగ్యమైనవాటిని తరువాత ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురించగలము. 1961 ఫిబ్రవరి 28 వ తేది తరువాత చేరే నవలలను పరిశీలించడం జరుగదు. (క్రిందటి సంచికలో ప్రచురించినట్లుగా 1961 జనవరి 31 వ తేది కాదు.)

బహుమతి పొందిన నవలను ఉగాది ప్రత్యేక సంచిక నుండి వరుసగా ప్రచురించగలము.

## ఉత్తమమైన నవలకు

## బహుమతి రు 250 లు

**నవలలు మాకుచేరవలసినఆఖరితేది 1961 ఫిబ్రవరి 28.**

—సంపాదకుడు.

"వస్సేనా రమ్మన్నది? నిజంగానా!!!" అన్నా.

"మిమ్మల్నే సార్ ... ఆఫీసులో మీరూ, నేనూ తప్ప ఇంకోరు ఉండరుగా......" అన్నాడు మీదికెత్తిన మీసాన్ని మెలేస్తూ. ఆ మాటకు నా హృదయం విలా విలా తన్నుకుని ఏడిచింది......

"సరిగా వినిపించుకొన్నావా అయ్యగారన్నది... ఆ చెవులమీద నుంచీ కట్టంత తలపాగా ఒకటి చుట్టేసుకుంటున్నావ్... వినబడి ఏడవటం లేదేమో అని అనుమానం. జాగ్రత్తగా విన్నావా?...... వస్సేనా

కలిచింది?..." అని గుచ్చి గుచ్చి అడిగేను.

"నా చెవుల మీద తలపాగా ఉన్నా చక్కగా వినబడుతుందండి... తమకి అనుమానంగా ఉంటే వెళ్ళడం మానేయండి" అన్నాడు కచ్చితంగా...

నేను లోపలకు వెళ్ళగానే శ్రీవారు చిత్రగుప్త డైరీ తీసి, కనుబొమలు మీదికెత్తి చక్రాల్లా కళ్ళు చేసి

"ఆ రిటర్న్ ఎంతవరకు వచ్చింది? ఆ రిజిస్టరు పోస్టింగు ఏం అయింది?... ఆ రిఫరెన్సులు ఎక్కడ మూలుగుతున్నాయి?..." అంటూ ప్రశ్నల వర్షం ఊపిరి సలపకుండా కురిపించేరు.

వాటన్నిటికీ యథాశక్తిగా జవాబులు చెప్పకొని వినమ్రుడనై తలొంచుకొని నుంచున్నా...

శ్రీవారు సింహాసనంలో అటూ ఇటూ దర్జాగా కదలి రెండు వక్కపలుకులు, ఒక లవంగం మొగ్గ, నాలుగు యాలకగింజలు నోట్లో వేసుకుని సుగంధం గుప్పుమంటూండగా నావైపు క్రీగంట చూసేరు- ప్రేమతో అనుకోనేరు......!

"ఆఁ... ఇవ్వాళ అప్పుడే ఆఫీసునుంచి చెక్కేస్తున్నావేం?... అయినా ఈ మధ్య నీకు బద్ధకం అడ్డంగా మహా బలిసిపోయిందోయ్...... స్వతంత్ర భారత్‌లో ప్రతి పౌరుడూ ఒళ్ళువంచి, నిస్వార్థంగా రాత్రింబవళ్ళు శ్రమించాలంటూ నాయకశిఖామణులు ఘోషిస్తూంటే మీరు కొండ చలనల్లా చలించకపోవటం శోచనీయం...

# శ్రీమతి - శ్రీవారు

మళ్ళీ మాటాడుతే క్రిమినల్ అఫెన్సు కూడాను! ప్రమోషను కావాలంటే మజాకా అనుకున్నావా?...... ఎంత కష్టపడాలి!... ఎందరి కాళ్ళు గుద్దాలి! ఎన్ని చీవాట్లుతిని అరిగించుకోవాలి. హక్కులం కావాలంటారు గాని మీలో ఒక్కడికి బాధ్యతుందా?... హక్కులంటే ఏవిటో కూడా మాకు తెలిసేదికాదు......కాని బాధ్యతో,కొండంత ఉండేది...మా కాలంలో ఎవరి శరీరం కోసినా రక్తానికి బదులు చీవాట్లు కనిపించేవి... మానావమానాలు కులమాత్ర సంబంధమైన జీవానికి గాని ఆత్మకు లేవు అన్న అంతర్యోగం అవలంబించి ఆఫీసరు యొక్క వారిసతీమణి యొక్క కరుణా కటాక్ష వీక్షణకోసం పడిగాపులు పడేవాళ్ళం...... అవును గాని మొన్న మా ఇంట్లో భోగిపళ్ళకు ఎటెండు అవమని నా మిసెస్ పిచ్చిగాడిచేత కబురెడితే మీ ఆవిడ రావటం మానేసిందటగా...అది ఎంత అహంకార భూయిష్టమైన తప్పిదమో తెలుసుకున్నావా?..." అన్నారు.

"అది చాలా పెద్ద అపరాధం...యావజ్జీవ కారాగారశిక్ష వెయ్యతగ్గ ఘోర అపరాధంసార్...నాకు ఈ విషయం తమరి నోటిద్వారా ఇప్పుడే తెలిసింది...సారీ నమ్మండి...ఇరవై నాలుగు గంటలూ ఆఫీసులోనే సరిపోతూంది...ఈ సంగతి ఇదివరకే తెలిసినట్లయిన దానిపళ్ళు తోమా నురబ్బా మోగించి ఉండేవాణ్ణి...సార్ మీరేం బాధపడొద్దు...నేను ఎంక్వయిరీ చేసి అటువంటి తప్పిదాలు, అపచారాలు ఇటుపైని జరక్కుండా చూసుకుంటాను—

"సరేగాని, లాస్టు ట్వెంటీ ఇయర్సు తాలూకు ఇన్ఫర్ మేషను ఏదో కావాల్ట వీడికి...తెల్లవారేసరికి తయారుచేసి నా ఇంటికి ఏడున్నరకు పట్టుకురా..." అని ఓ ఎర్రతోక తగిల్చిన తెల్ల రిఫరెన్సు నా కందిచ్చారు...చేతో నిప్పు పట్టుగున్నట్లుగా ఉంది.

ఇవాళ రాత్రేకాదు, రేపు రాత్రిల్లా కూచున్నా అయ్యేదా ఇది? శివ శివా! ఏం ఖర్మ చేశానయ్యా!...మరి సినిమా సంగతి?...

"ఏమండోయ్! టయిం అయిపోతూంటే రారేం?..." అని శ్రీమతి కోరం కోరంగా అంటూన్నట్లు అనిపించింది...నా పని కురుక్షేత్రంలోని అర్జునునిలా ఉంది..అటుప్రక్క భార్య...ఇటుప్రక్క ఆఫీసరు...చేతిలోని నుప్పయిటన్నుల బరువు బాధలతో కూడిన కాగితాన్ని మడిచి జేబులో పెట్టేను... అగ్నిహోత్రాన్ని జేబులో పెట్టుకున్నట్లుగా నే ఉంది...అయినా తప్పదు...—

"సార్! ఇవాళ్టికి నాకు శలవు ఇప్పించాలి..." అన్నా. శ్రీవారు భగ్గున మండిపొయ్యారు...

"ఇదేం ఆఫీసుపని అనుకున్నావా మరోటనుకున్నావా? కేసబియాంకోలా డ్యూటీ అంటే ప్రాణాలయినా అర్పించేయాలి...అప్పుడే ప్రమోషను...అప్పుడే కీర్తి..." అంటూండగా నేను అడుతగిలి "కాదుసార్! మా ఆవిడకు హాండ్రెడ్డెండ్ ఫోరు ఫీవరండి...ఈ పాటికి ఓ డిగ్రీ ఇంకా పెరిగేఉంటుంది...ఇంతకూ ఇవ్వాళ ఆదివారం, పైగా ఆరు కావస్తూంది..." అంటూ ధైర్యంచేసి అని చేతులు వెనక్కు కట్టుకొన్నా.........

"వాట్!! ఏవన్నావ్?...అసలు నువ్వు ట్వెంటీఫోరు అవర్సు ఫుల్ టైం సర్వెంటువి!...ఒక్క సెకండు కూడా తక్కువ అవడానికి వీల్లేదు...తెలుసా!... అదీగాక కాండక్టు రూల్సుకి విరుద్ధంగా వాగుతున్నావ?...డిసిప్లినరీ ఏక్షను నిన్ను ఎందుకు గురిచెయ్యకూడదు..." అని ఉగ్రులై "పిచ్చయ్యా! ఓ జింజర్ సోడా తీసుకురా..." అన్నారు.

ఒంటికి చెమటలుపట్టి, బట్టల్ని సగం తడిపేశాయి—

"చిత్రం!...తమరు శెలవిచ్చినదాంట్లో ఒక్కటీ అబద్ధంలేదు...ఆ వైభవ జ్వరం

(59-వ పేజీ చూడండి)



రాక్షసం చేత అలా అన్నా...క్షమించాలి.." అని ప్రాధేయపడ్డాను...

"అంత కొంప మునిగిపోతూంటే ఇగురునో బాగునో కొంచెం కని పెడుతూండమని చెప్పి రాలేకపోయావ్...... అసలు నీకు జ్ఞానం లేదోయ్..." అంటూండగానే పిచ్చేశ్వర్రావ్ తారాజువ్వలా దూసుకు వచ్చాడు లోపలకు.

"అయ్యగారూ! అమ్మగారు జీప్‌లో వచ్చేరు...తమర్ని అర్జంటుగా బయటకు రమ్మంటున్నారు..." అన్నాడు.

"ఏమోయ్ కుచేల్రావ్...అర్జంటు బిజినెస్ మీద వెళుతున్నాను...ఎర్లీ మార్నింగునే ఆకౌంట్లు తీసుకొని రావాలిసుమా... రాత్రల్లా కూచునిఅయినా పూర్తిచేసుకు రావాలి..." అంటూ నాకు ఓ వార్నింగు ఇచ్చి వెళ్ళిపోయ్యారు...

శ్రీవారు అలా వెళ్ళగానే నేనిలా ఇంటిముఖం పట్టేను.

ఇంటికి వెళ్ళేసరికి శ్రీమతి కోరాలు మురియాలు తెగ నూరుతూంది... అగ్నిహోత్ర దండకం ప్రారంభించింది.

"ఏం ఇంత పెందరాళే వచ్చారేం...చిట్టావర్జాలు చొక్కా పంచ పట్టుకొని వదలలేదు గామాలు పాపం!...మిమ్మల్ని అనవలసిన పనిలేదు...ఇంకో గతిలేక ఆఫీసులో అఘోరిస్తూన్న ఆ ఆఫీసరుయముణ్ణి అనాలి. ఆఫీసుకెడితే చాలు భల్లూకంలా పట్టేసి పిప్పి చేస్తున్నాడు... ఆముండాకొడుకు..." అని మెటికలు ఫెళఫెళ విరిచేసి ఇంకా తిట్టబోతూండగా నాకుకోపం నఖశిఖ పర్యంతం వ్యాపించింది...

"ఇదుగో నన్నంటే నాకిష్టమే గాని మా ఆఫీసరుగార్ని అన్నావంటే బాగోదు... శ్రీవారు మన శ్రేయస్సు సర్వదా కాంక్షించే ప్రత్యక్ష దైవ స్వరూపులు...రాబోయే మన ప్రమోషనుకి ఇవన్నీ పరీక్షలే! అగ్ని పరీక్షలు!! ఇవి కాస్త నిభాయించుకున్నామంటే మనం కోటలో పాగా వేసినట్టే నే పిచ్చిదానా! ఇహ ఒక్క అక్షరం అయినా శ్రీవారిని అన్నావా మనిద్దరికీ చెడుతుంది జాగ్రత!...అని హెచ్చరించాను ఆవేశపూరితంగా. మా ఆవిడ ఆగ్రహం నా ఆవేశం రెండూ బ్రహ్మాస్త్రాల్లా ఢీకొని రాపాడి, పోట్లాడుతూంటే "వహవ్వా, వహవ్వా" అంటూ మా కుర్రకుంకలు చప్పట్లుకొడుతూ "అమ్మ గెలుస్తుందో నాన్న గెలుస్తాడో" చూడాలంటున్నారు.

"ఇహ చాలెండి...చాలా గొప్పవారే..." అంది విసురుగా.

"చాలా? అయితే సరే..." అనేసి పెకిలుతున్న శైళ్ళపర్వత శ్రేణుల్ని ముడివిప్పి లోపలపెట్టేను.

"వధవల్లారా నడవండర్రా" అంటూ కుర్రాళ్ళను బయటకునెట్టి, నాకేసి చూసి

# శ్రీమతి-శ్రీవారు

(12-వ పేజీ తరువాయి)

"రిక్షాలు తీసుకురండీ...పదండి..." అని నన్ను పంపింది...

రిక్షాలమీద హాలుదగ్గర కెళ్ళాం...టిక్కెట్లు దొరుకుతే అయిపోయేయ్ అన్నారు. కావాలంటే రిజర్వుటిక్కెట్లు ఉన్నాయిట.

"విన్నావా? ... నాదగ్గర ఇంతకన్నా లేదు..." అన్నాను మా శ్రీమతితో.

"ఎంత కావాలి..." అంది చురుగ్గా.

"ఓ రెండియ్యి..." అన్నా అవకాశం వినియోగించుకుంటూ—చకచకా రుమాలిప్పి విచ్చురూపాయలు రెండు ఇచ్చింది.

టిక్కెట్లుకొని హాలులోకి వెళ్ళేసరికి ఆట ప్రారంభమయి అయిదు నిముషాలు దాటింది.

"మీ నుంచే లేటు అయింది..." అంది విసుగుతో.

"నానుంచేమిటే దౌర్భాగ్యులారా! ఎదురుగా కొండంత ఆఫీసరుంటే వదిలేసి ఎలా వచ్చేయటం..." అనేసి ఒళ్ళో ఎగురుతున్న మా కుర్రవెధవ నెత్తిని ఒక్క దెబ్బ కొట్టి అణిమిపెట్టి కూచున్నా.

"రేపటేనుంచి సెలవు పెట్టండి...రోగం కుదురుతుంది..." అంది కోపంగా.

"ఎవరి రోగమే?..." అంటూండగా "మాస్టారూ! కొంచెం మాట్లాడ్డం మానేస్తారూ!..." అన్నాడు ప్రక్కాయన చిరాకుగా.

మా శ్రీమతి మరేం మాట్లాడలేదు.

* * *

ఇంటర్ వెల్ లో లైట్లన్నీ ఒక్కమాటు వెలిగాయి. వెనకవాళ్లు, ముందువాళ్లని, ముందువాళ్ళు వెనకవారిని చూసుకుంటున్నారు.

ప్రేమపక్షులు కిచకిచలాడుతున్నాయి... డ్రింకులు తాగుతున్నాయి...

నాకళ్ళు సెర్చిలైటులా ఆ హాలంతా గాలించసాగేయి.. మా వెనక కుర్చీల్లో సతీసమేతంగా కూచుని సోఫ్టు తింటూన్న మా ఆఫీసరుగారు, మా ముందుకుర్చీల్లో భార్యా సమేతంగా కూచుని పకోడీలు నములుతూన్న పిచ్చేశ్వర్రావ్ హఠాత్తుగా నాకంటబడ్డారు—అప్రయత్నంగా శ్రీవారి దృష్టి మా కుటుంబంపై పడ్డది-పడక ఏం చేస్తుంది...గోచార రీత్యా జన్మలో శని, అష్టమంలో గురుడు ఉన్నారు.

నాకు ముచ్చెమటలు పోసినాయి...

"ఏమేయ్, అనుకున్నంత పని అయింది... ఆయన వెనకనుంచి చూస్తున్నాడే...అన్నా గాభరాగా.

"చూస్తే చూడనీయండి. కొరుక్కు తినలేడు...కళ్ళు నొప్పిపుట్టే వాడంతట వాడే చూట్టం మానేస్తాడు. అయినా ఈ చూడ్డం రోగం చిన్నా పెద్దకు అంటువ్యాధి అయిపోయింది. ఇంతకూ వాడెవడు?..." అంది దర్జాగా.


"ఆయనే నే!...మా ఆయనే!! మా దొరగారే!!! వెనకనుంచి మన సకుటుంబాన్ని చూస్తున్నారే..." అన్నా కంపితస్వరంతో.

"చూస్తే చూడనీయండి...సినిమాకు వెళ్ళడానికి వాడికేం హక్కుంది"......?

"నేను ట్వంటీ ఫోర్ అవర్సు సర్వెంటుని...నామీద వారికి సంపూర్ణ గుత్తాధికారం వుందే వెర్రిమొగమా!...నీకు జ్వరం అని అబద్ధం ఆడేను. అర్జంటు లెటర్స్ తయారుచేయమంటే అలాగేనని ఆయనకు తెలియకుండా ఇలా వచ్చేశా... ఒకటికి రెండు తప్పులు—శ్రీవారు దండన విధించడంలో యమధర్మరాజు అడుగుజాడల్లో నడుస్తారే! నీకేం ఇంట్లో గువ్వపిట్టలా కూచుంటావ్!" అనేసి హడిలి ఛస్తున్నా...

"ఆడదానిలా అలా భయపడతారేం... ఆ విషయాలన్నీ ఓ క్షణం మరచిపోండి... ఆ నాయుడుగారి 'ప్రక్కనిలబడి' రికార్డు ఎంత కమ్మగా, తియ్యగా ఉందో వింటున్నారా..." అంటూ తన్మయత్వంలో వుండిపోయింది మా శ్రీమతి—

మా శ్రీవారి విశ్వరూప సందర్శనంలో లీనమైపోయిన నాకు ఏం అనాలో తోచలేదు. ★



ఆంధ్రప్రదేశ్‌కు ఏజంట్లు: సీతారామ జనరల్ స్టోర్సు ఏజన్సీస్, విజయవాడ సికిందరాబాదు